# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

శుక్రవారం | 9 | మే | 2025 | పేజీలు: 5


## ఢిల్లీలో రైల్వే బోర్డ్ చైర్మన్‌ను కలసిన ఎంపి జి.నగేష్



ఆదిలాబాద్ బ్యూరో మే 8, (ప్రజా జ్యోతి) ఢిల్లీలో ఆదిలాబాద్ పార్ల మెం ట్ సభ్యులు గోడం నగేష్ గురు వారం రైల్వే బోర్డ్ చైర్మన్ సతీ ష్ కుమార్ మర్యాద పూర్వకం గా ని కలిశారు. ఈ సందర్భం గా ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో పలు అభివృద్ధి పను లు వారి దృష్టికి తీసుకెళ్లారు. ఎల్ సి నం. 29, 30 ఆర్ ఓ బి, ఆర్ యు బి గురించి తాంసి బస్టాండ్, ఎల్ ఐ సి ఆఫీసు వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణా నికి నిధులు మంజూరు గురిం చి, రైల్వే అండర్ బ్రిడ్జి 169/ 56 కె. ఎం బొరజ్ వద్ద పనుల గురించి, రైల్వే అండర్ బ్రిడ్జి 16 3/8-9 ఆదిలాబాద్ వద్ద గురిం చి, కాగజ్ నగర్ లో వందే భార త్ రైలు నిలుపుటకు విన్న విం చగా వారు సానుకూలంగా స్పందించి అధికారులకు ఆదే శాలు ఇచ్చారు.

### ఎండ వేడిమికి మాజీ మంత్రికి

# మతిభ్రమించింది



## ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్

ఆదిలాబాద్ బ్యూరో మే 8, (ప్రజా జ్యోతి) ఎండం వేడిమి, తీవ్రత వల్ల మాజీ మంత్రి జోగు రామన్న కు మతి భ్రమించిందని, వేడి మిని తట్టుకోలేక ఇష్టారీతి న మాట్లాడుతున్నారని ఆదిలా బాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ ఘాటుగా విమర్శించారు. ఆది లాబాద్ పత్తి కొనుగోలులో అక్ర మాలు జరిగినాయి అని, ఆ అక్రమాలలో ఎమ్మెల్యే సహకా రం ఉందని ప్రెస్ మీట్ లో మా ట్లాడిన జోగు రామన్న మాట ల్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు.ఎండల వేడికి జరిగిపోయిన జోగు రామన్నఏది జరుగుతే ఎవరికి సంబం ధం ఉంటుందో కనీసం అవగా హన లేకుండా మాట్లాడుతు న్నాడని, వ్యవసాయ శాఖ మంత్రికి తాను ఫిర్యాదు చేస్తేనే ఆదిలాబాద్ లో కొన్ని జిన్నింగ్ మిల్లులు ఎక్కువ పత్తి కొను గో లు చేశారని ఆరోపణలు వస్తు న్నాయని,

..మిగతా 2లో



### పదవ తరగతి పరీక్షల్లో జిల్లా టాపర్లకు

# కలెక్టర్ విందు

### ప్రభుత్వ పాఠశాల జిల్లా టాప్ విద్యార్థులకు అభినందనలు

### కలెక్టర్, జడ్జి, ఎస్పీ.

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే8 ,(ప్రజాజ్యోతి). పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ పాఠశాలల 13 మంది విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. గురువారం రాత్రి కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లా విద్యార్థులు పదవ తరగతిలో మెరుగైన ప్రతిభ కనబరిచారు. ఇది అందరికీ గర్వకారణం. లక్ష్యాన్ని నిర్ణయించుకొని కృషిచేస్తే జీవితం లో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి దేశ, విదేశాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నవారి ఉదాహరణలు గుర్తుచేశారు. జిల్లా జడ్జి శ్రీమతి శ్రీవాణి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు జీవితానుభవం ఎక్కువగా లభిస్తుంది. వారు చిన్నప్పటి నుంచే సమస్యల పరిష్కార నైపుణ్యం అలవర్చుకుంటారని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే విజయాన్ని

..మిగతా 4లో

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం కల్పించాలి

## కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే8 ,(ప్రజాజ్యోతి). జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో సమర్థవంతమైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వైద్యాధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో వైద్యశాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు ఆసుపత్రుల్లో అవసరమైన మందులు, వైద్య పరికరాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం లభ్యం కాక కొందరు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలని, ప్రజలు స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు రావాలని కోరారు. అంబులెన్సు సేవలు సమయానికి అందేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, అందుబాటులో ఉన్న వాహనాల వివరాలు తెలుసుకున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రులకు వచ్చే రోగులకు తక్షణమే వైద్యం అందాలని, పేదలకు మెరుగైన వైద్యం అందుతోందన్న నమ్మకాన్ని ప్రజల్లో కల్గించాలన్నారు. వైద్యులు, సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి రాజేందర్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకుడు గోపాల్ సింగ్, వైద్యాధికారులు సురేష్, సౌమ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





## గీత కార్మికులు (గౌడన్నలకు) కిట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఖానాపూర్ మే 8 (ప్రజా జ్యోతి )**ఖానాపూర్ పట్టణంలో గీత కార్మికులు గౌడన్న లకు కిట్లను స్థానిక ఎమ్మెల్యే బొజ్జపటేల్ గురువారం క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు గీతా కారుల సంక్షేమం కోసం సొసైటీలను ఏర్పాటు చేసి ఈత తాటి వనాలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం సహకరిస్తుందని ప్రమాదాలు జరిగితే వారికి ఇన్సూరెన్స్ సౌకర్యంతో పాటు తాటి చెట్లను ఎక్కేందుకు ప్రమాదాలు జరగకుండా నాణ్యమైన మోకు కత్తులు కళ్ళు గీసే పరికరాలను ఉచితంగా పంపిణీ చేస్తుందని అన్నారు

**ఎక్సైజ్ అధికారులు పారదర్శకంగా పనిచేయాలి: ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

**ఖానాపూర్ మే 8( ప్రజా జ్యోతి)** ఖానాపూర్ పట్టణంలో గౌడనులకు కిట్ల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన ఎక్సైజ్ శాఖ అధికారులతో క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బొజ్జపటేల్ సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎక్సైజ్ అధికారులు పారదర్శకంగాపనిచేయాలని ఆదేశించారు గ్రామాల్లో విచ్చలవిడి బెల్ట్ షాపులు నాటు సారా గుడుంబా లాంటి అరికట్టాల్సా బాధ్యత ఎక్సైజ్ శాఖపై ఉందని అన్నారు విధులు నిర్వహిస్తూనే తమకు కావలసిన సౌకర్యాలను తమకు నివేదించి తీర్చుకోవాలని ఎమ్మెల్యే బొజ్జోపటేల్ ఎక్సైజ్ అధికారులకు కోరారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పడగల భూమన్న వైస్ చైర్మన్ మాజీ ద్ తదితరులు పాల్గొన్నారు



## ఘణంగా శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు

**పాల్గొన్న ఖానాపూర్ ఎమ్మెల్యే**

**కడెంలో ఘనంగా మంత్రి పొ న్నం ప్రభాకర్ జన్మదిన వేడుక లు**

**కడెం, మే 8(ప్రజా జ్యోతి):** మండలంలోని చిన్నబెల్లాల్ గ్రామంలో శ్రీ లక్ష్మి వెంటేశ్వర స్వా మి ఆలయ 19వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘణంగా నిర్వ హించారు. ఈ ఉత్సవాలకు ఖానాపూర్ నియోజకవర్గ శాస నసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ హాజరయ్యారు. ఈ సంద ర్భం గా ఎమ్మెల్యే ఆలయంలో ప్ర త్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల అభివృద్ధి ప్రత్యేక కృషి చేస్తోందని అన్నారు. అనంతరం కడెం పట్టణ కేంద్రం లో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభి వృద్ధి పథంలో ముందుకు నడి పేందుకు పొన్నం ప్రభాకర్ విశే ష కృషి చేస్తున్నారని తెలిపా రు. బిసిల సంక్షేమం కోసం అ హర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే, మంత్రి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పా ల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షల్లో జిల్లా టాపర్లకు కలెక్టర్ విందు

మొదటి పేజీ తరువాయి...

సాధించడం సాధ్యమేనన్నారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, మీరు సాధించిన విజయం జిల్లాకు గర్వకారణం. మరింత ఉన్నత లక్ష్యాలు సిద్ధించేందుకు కృషి చేయండి అని విద్యార్థులను ప్రోత్సహించారు. అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, డీఈఓ పి. రామారావు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు మాట్లాడారు. విద్యార్థులకు అందించిన ప్రోత్సాహంతోనే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని, ఈ క్రెడిట్ కలెక్టర్‌కే చెందుతుందని అన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులతో కలెక్టర్ ముఖాముఖి చర్చలు జరిపారు. వారి అభిప్రాయాలు, లక్ష్యాలు తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్, జిల్లా జడ్జి, ఎస్పీ, ఇతర అధికారులు విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి భోజనం చేశారు.ఉత్తమ ఫలితాలు సాధిస్తే కలిసి భోజనం చేస్తాను అని కలెక్టర్ ఇచ్చిన హామీ మేరకే ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులకి ఇబ్బందులు కలుగకుండా
# జొన్న పంటని కొనుగోలు చేయాలి

**రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న**



**ఆదిలాబాద్ బ్యూరో మే 8, (ప్రజా జ్యోతి)** రైతులకు ఎలాంటి ఇబ్బందు లు కలగకుండా జొన్నలు కొను గోలు చేయాలని రైతు స్వరా జ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న డిమాండ్ చే శారు. గురు వారం ఆదిలా బా ద్ జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డ్ లో రైతులు తీసుకొచ్చిన జొన్న పంటను వరుస క్రమేణా గ్రామాల వారీగా కొనుగోలు చే సేవిదంగా పటిష్టమైన ప్రణాళిక పద్దతిలో కొనుగోలు చేయాలని రైతులు గగ్గోలు పెడుతున్న దృ శ్యం స్పష్టంగా కనిపిస్తుదని రై తు స్వరాజ్య వేదిక జిల్లా అధ్య క్షులు సంగెపు బొర్రన్న అన్నా రు. గురు వారం ఆయన ఆదిలాబాద్ మార్కెట్ యార్డ్ ని సం దర్శించి పరిశీలించారు. ఆది లాబాద్, మావలా, తలమడు గు మండలాలలోని జొన్న పం ట సాగు విస్తీర్ణం 22 వేల 428 ఎకరాలలో 7వేల 479 మంది రైతులు సాగుచేస్తున్నట్లు వ్యవ సాయశాఖ ఇచ్చిన రిఫోర్ట్ ఆధారంగానే ఆదిలాబాద్ మా ర్కెట్ యార్డ్ లో కొనుగోలు చేప ట్టిన నాటి నుండి తేది 07-05- 25 వరకు జొన్న పంటను తీసు కొచ్చిన రైతుల సంఖ్య 1440 మంది అయితే 48 వేల 302 క్వింటాల్లా వరకు జొన్న పంట ను కొనుగోలు చేశారని అయన అన్నారు. రైతులకి ఎలాంటి ఇ బ్బందులు కలుగకుండా పి ఏ సి ఎస్ సీఈఓ లు దూర దృష్టి రైతులు తెచ్చిన జొన్నపంటని వెంట వెంటనే కొనుగోలు చేసే విదంగా ప్రయత్నం చేయాలని, మార్కుఫెడ్ ఆధ్వర్యంలోని పి ఎ సి ఎస్ ద్వారా కొనుగోలు చే స్తున్నా అధికారులు దూర దృష్టి పెట్టవలసిన అవసరం ఉందని అయన అన్నారు. వివిధ దూర గ్రామాల నుండి రైతులు తీసుకోచ్చిన జొన్న పంటకి రక్షణగా ముందు జా గ్రత్తతో పాల్తీన్ కవర్లను కప్పు కునే విదంగా మార్కెట్ కార్యాలయ సిబ్బంది ఇవ్వవలసిన అవసరం ఉందని, ప్రస్తుతం అకాల వడగాండ్ల వర్షాలు పడే అవకాశాలు ఉండడం ద్వారా రైతులకి గన్ని బ్యాగు లు ఇచ్చి, తూకం ద్వారా కొ నుగోలు చేపట్టే విదంగా ప్రయ త్నం చేయవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు. రై తులు తీసుకొచ్చిన జొన్న పం టకి రక్షణగా మార్కెట్ కార్యాల య సిబ్బంది వాచ్మేన్స్,పోలీస్ సిబ్బందిని అందుబాటులో ఉండేవిదంగా చూడవలసిన అవసరం ఉందని ఆయన అ న్నారు. ఇందులో పాల్గొన్న రై తులు నవీన్, ప్రవీణ్, చిన్ను రామకృష్ణ, రమేష్, స్వామి, గంగాధర్, తదితరులు పాల్గొ న్నారు.

## ఎండ వేడిమికి మాజీ మంత్రికి మతిభ్రమించింది

మొదటి పేజీ తరువాయి...

కల్టివేషన్ చేయని వారికి కూడా కల్టివేషన్ చేసిన వారి వ్యవసాయ శాఖ పత్రాలు జారిచేసిన ఆరోపణలు వస్తు న్నాయని, రైతుల గురించి జో గు రామన్న మాట్లాడేటప్పుడు ఆదిలాబాద్ లో జరిగిన అనే క మైనటువంటి కుంభకోణాలు లో ఆరోజు మంత్రిగా ఉన్నప్పు డు పేపర్లలో టీవీలలో వార్తలు వచ్చాయన్నారు. మంత్రిగా ఉ న్నప్పుడు కల్ప కుంభకోణం , హరితహారం కుంభకోణం, బీసీ కార్పొరేషన్ లో రుణాలకు, మీ కు ప్రత్యక్షంగా పరోక్షంగా పాత్ర ఉందన్నారు..నాడు నేడు రై తుల కొరకు ఆందోళన చేసి వా రి కి అండగా నిలిచింది తానే న ని గుర్తు చేశారు. జోగు రా మన్న మాట్లాడేటప్పుడు ఒక టికి రెండుసార్లు ఆలోచించుకో వాలని హితో పలికారు.నేను మాట్లాడితే నీకు కష్టమవుతది జోగు రామన్న, నాకు సంబం ధం లేనటువంటి వ్యవహారాల లో నా మీద బురదజల్లే ప్రయ త్నం మానుకోవాలి అన్నారు. నీ మీద మాట్లాడాలంటే అనేక మైనటువంటి విశాలు ఉన్నా యన్నారు. ప్రజలు నీకు ఒక శిక్ష ఖరారు చేశారన్నారు.. నా లుగుసార్లు ఎమ్మెల్యేలు ఉన్న ప్పుడు కానీ పనులు ఇప్పుడు పనులు ఇక్కడ పాయల్ శంక రకు పేరు వస్తుందో అని.. పాల్ శంకర్ కి పేరు వస్తే దాన్ని చూసి నువ్వు తట్టుకోలేవని చిల్లర రాజకీయాలు మానుకోవాలి అని అన్నారు. రాష్ట్ర ప్రభు త్వంతో విచారణ చేపట్టాలని కోరింది తానేనని, వ్యవసాయ శాఖ మంత్రి కి కోరింది నేను బా ధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిం ది తానేనని, కేంద్ర ప్రభుత్వం నిధులు రూపాయి రైతుకి అం దాలని ఖర్చు పెట్టాలని, మధ్య దళారులు ప్రభుత్వం మోసం చేస్తే వారిపై కఠిన చర్యలు తీ సుకుంటామన్నారు.ఇందుకోసం కేంద్ర బృందం పర్యటన చే సిందని అన్నారు. నీతిగా నిజా యితీగా రాజకీయాలలో ఉం డాలనుకుంటున్నామని,ప్రజల అవసరాల కొరకు ప్రజల మం చి కొరకు పని చేయాలనుకున్న ఈరోజు మాజీలైన డబ్బుల బె డద,డబ్బుల బాధ తప్పడం లేదన్నారు.అక్రమాలు చేసే అలవాటు నీకు నువ్వు లాలూ చీ పడే అలవాటు నీకు ఉంద న్నారు. ఈ కార్యక్రమంలో నా యకులు ఆదినాథ్. ఆకుల ప్రవీణ్, రఘుపతి,జోగు రవి, దినేష్ మోటోలియ,రాజేష్, శ్రీ నివాస్, వేద వ్యాస్,ముకుంద, సూర్య నగేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## గన్ని బ్యాగుల కొరత లేదు

**అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్**

**ధాన్యం కొనుగోలు కేంద్రాల పరి శీలన**

**కడెం,మే 8 (ప్రజా జ్యోతి):** ధాన్యం కొనుగోలు కేంద్రాలలో గన్ని సంచుల కొరత ఏమాత్రం లేదని, నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ కి షోర్ కుమార్ అన్నా రు. గురువారం కడెం మండ లంలోని లింగాపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. అనంతరం మండల కేంద్రంలోని గన్ని గోదా మును పరిశీలించి మాట్లాడా రు. కొనుగోలు కేంద్రాలలో ఆర బోసిన వరిధాన్యాన్ని మైచర్ వ చ్చిన వెంటనే తూకం వేసి ధా న్యం తరలించాలని కేంద్రం ని ర్వాహకులకు సూచించారు. కొనుగోలు కేంద్రాలలో రైతుల కు ఏమాత్రం ఇబ్బందులు లే కుండా చూడాలని,సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ డీ ఎం సుధాకర్, డిసిఓ పల్లె పాపయ్య, అసిస్టెంట్ రిజి స్ట్రార్ పి శ్రీనివాస్,ఎమ్మార్వో ప్రభాకర్, ఆర్ ఐ శారద, పలు వురు మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ రక్షణకు పాటుపడాలి

**నార్నూర్ మే 08(ప్రజా జ్యోతి)** ప్రతి ఒక్కరు రాజ్యాంగ రక్షణకు పాటుపడాలని రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్ అన్నారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో లిడిసిసి అధ్యక్షుడు విశ్వ ప్రసాద్ మరియు మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు లి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రేపటి తరానికి రాజ్యాంగ ఫలాలు అందించుటకు భారత రాజ్యాంగం కాపాడుకోవడం మన బాధ్యత అన్నారు. కార్యక్రమంలో లిపెద్దపల్లి గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్ సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్ లికాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దేవరావు లోఖండే, మాజీ మార్కెట్ వైస్ కమిటీ చైర్మన్ షేక్ దాదే అలీ, మాజీ జెడ్పిటిసి హేమలత బిరుజులాల్, డైరెక్టర్ కాంతారావు, వీటీడీఏ చైర్మన్ దిగంబర్, ఆడే రాథోడ్ దత్తారం, మాజీ ఎంపీటీసీ పరమేశ్వర్,కరీం ఖాన్,మహిళా నాయకురాలు భానోత్ ప్రణీత, సింధు, షేక్ దస్తగిరి, మహమ్మద్, జాకీర్, నసీర్, రమేష్, మాజీ సర్పంచ్ దిగంబర్, విట్టల్, సంతోష్, యువరాజ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## పేద యువతి వివాహానికి ఆర్థిక సాయం

**ప్రజాజ్యోతి మే 08 (చెన్నూరు)** కోటపల్లి మండలంలోని సిర్స గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన బొల్లె పార్వతి కుమార్తె గంగక్క వివాహం నిశ్చయం కాగా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న వారి దీనస్థితిని తెలుసుకున్న కోటపల్లి మండల బీజేపి పార్టీ అధ్యక్షుడు పెద్దింటి పున్నం చంద్ గురువారం రోజున ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం చేశారు. మండలంలోని నిరుపేదలకు రానున్న రోజులోనూ తనవంతుగా సాయం చేస్తానని పున్నం చంద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి బూత్ అధ్యక్షుడు రాతిపెల్లి గణేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## సేంద్రియ సాగు.. ఎంతో బాగు

**పశువుల ఎరువు పచ్చి రొట్టె పైర్ల సాగు నేల సారానికి ఎంతో మేలు**

**సహజ ఎరువులతో ఆరోగ్యం**

**సాగులో సారం తో పాటు సహజ పద్ధతిలో పంటలు పండించాలి**

**రసాయన ఎరువుల వాడకం కొంత తగ్గించాలి**

**బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి**

**బోథ్, మే 8 (ప్రజా జ్యోతి)** బోథ్ మండలంలోని పాట్నాపూర్ గ్రామంలోని రైతు వేదికలో రైతు ముంగిట శాస్త్రవేత్తలు అనే అవగాహన కార్యక్రమాన్ని అన్నదాతలకు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ పంట మార్పిడితో రైతులకు చాల మేలు జరుగుతుంది అని పేర్కొన్నారు. అలాగే రసాయన ఎరువులను తక్కువగా వాడాలని సూచించారు. నేలతల్లి సారాన్ని పెంచితే పంట దిగుబడులు అధికంగా వస్తాయని తెలిపారు. ముఖ్యంగా మూగజీవాల పశువుల ఎరువులను వాడాలని చెప్పారు. సహజ సేంద్రియ పద్ధతిలో సాగు వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు అని తెలిపారు. ఎటువంటి విత్తనాలు కొన్న రసీదులు భద్రపరిచి కష్టలలో నష్టపరిహారము పొందవచ్చు సాగునీటి ఆదా చేయండి భావితరాలకు అందించడం జరుగుతుంది చెట్లను పెంచండి పర్యావరణాన్ని కాపాడండి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ గొర్ల రాజు యాదవ్, షేక్ అబూథ్ శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారులు పాట్నాపూర్ గ్రామ వ్యవసాయదారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల బతుకు మట్టి గోడల్లో తడకల్లోనేనా?

**గుడిసెలో ఉన్న పేదల బతుకులు మార్చాలని**

**ముఖ్యమంత్రి ఇందిరమ్మ ఇల్లు ఇస్తే కమిటీలు దయచూపడం లేదు**





**కొమురం భీమ్ జిల్లా ప్రతినిధి మే 8 ప్రజా జ్యోతి** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం సరండి గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో అవకతవకలు జరిగాయని పలువురు గ్రామస్తులు, అర్హులైన లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గురువారం సరండి గ్రామానికి చెందిన వాడై లక్ష్మణ్, దేవాజి మాట్లాడారు.జన్మస్థలి అయిన సరండిలోనే వాడై లక్ష్మణ్ పెళ్లై ఒక రేకుల షెడ్డు వేసుకుని చుట్టుపక్కల తడకలు కట్టుకుని బతుకు తున్నాను అన్నారు. తనకి ఇద్దరు ఆడపిల్లలు సంతానం అని తండ్రి,తాతల నుండి ఆస్తిపాస్తులు, భూమి గట్రా ఏమిలేదని చెప్పుకొచ్చారు.గ్రామంలో పుట్టిపెరిగి జన్మస్థలం అయిన నిరుపేదలకు కాకుండా కొత్తగా కొద్దిపాటి సంవత్సరాల తరబడి వేరే ఊరి నుంచి జిల్లాల నుంచి వచ్చి బతుకుతు రాజకీయాలు చేస్తున్నా వారికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారని.గ్రామంలో పుట్టిపెరిగిన వారికి అన్యాయం జరుగుతుందని అభిప్రాయపడుతున్నారు. మొదట్లో గ్రామ సభలో ఇందిరమ్మ ఇళ్ల జాబితాలోకి తన పేరు వచ్చిందని కార్యదర్శి చెప్పారని,కమిటీలకి వచ్చేసరికి ఇందిరమ్మ ఇళ్ల మొదటి జాబితాలో తన పేరు లేకపోవడంతో ఆశాలన్నీ ఆవిరి అయ్యాయని కన్నీరుమున్నీరు అయ్యారు. ప్రభుత్వం పేదలకు ఇళ్ళు ఇస్తుందని వస్తే ఇల్లు కట్టుకుందమని కాంగ్రెస్ ప్రభుత్వంలో తనకంటూ ఒక ఇల్లు ఉంటుందన్నా. కల కలగానే మిగిలిందన్నారు. పెరు ఎందుకు లేదని అధికారులను అడుగగా కమిటీలకు తెలుసు కావాలంటే రెండో లిస్టులో వస్తుంది. అప్పటి దాకా వెల్లిపో అన్నారని. ఇక దీనిపై నమ్మకం లేదని. మీడియా ముందుకు వచ్చానని పేర్కొన్నారు. అనంతరం దేవాజి, ఇతర బాధితులు చెబుతూ ఇందిరమ్మ కమిటీలో ఉన్న వారి కుటుంబ సభ్యులకు, కమిటీ లకు వత్తాసు పలికే ఉన్నోల్లా కు మొదటి ప్రాధాన్యం ఇస్తూ ఇల్లు మంజూరు కావడం, అర్హులకు మంజూరు కాకపోవడంపై వారు,పలువురు ఆవేదన వ్యక్తంచేశారు. జాబితాను తొలగించి అధికారులు మరోసారి సర్వే చేయాలని వారు, గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. నిజమైన లబ్ధిదారులకు కాకుండా, ఆస్తిపాస్తులున్న వారు, కాంగ్రెస్ అనుయాయులకే ఇండ్లు కేటాయించారని,వారితో పాటుగా మరికొందరు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అర్హులైన పేదలకు మొదటి ప్రాధాన్యతగా ఇందిరమ్మ ఇండ్లు దక్కాలని,ఉన్నవాళ్ళ కుమారుల పేరు ఇళ్ల జాబితాలో ఉండటంపై పలువురు గ్రామస్తులు మండిపడుతున్నారు.అర్హత ఉన్నవారికి మొండి చేయి చూపిస్తుందని ఇందిరమ్మ కమిటీ కే ఇల్లు అని. ఇందిరమ్మ ఇళ్లలో అవకతవకలు జరిగాయని గ్రామానికి చెందిన పేదల ఇళ్లకు సంబంధించిన అధికారులు ఎంపీడీవో,ఇతర అధికారులు వచ్చి చూసింది లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పథకం నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు అనే కార్యక్రమాన్ని చేపట్టింది. కానీ సరండి గ్రామపంచాయతీలో సరండి, నార్లాపూర్ లో ఇండ్లు వచ్చిన కొన్ని వ్యతిరేకంగా ఉన్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.పేదలకు కమిటీ మెంబర్లకు గ్రామంలో వ్యక్తిగతంగా గొడవల కారణంగానే అర్హులైన పేదలకు మొదటి స్థానంలో పేర్లు రాకపోవడానికి కమిటీలు అడ్డుకున్నారని ఆరోపించారు.కార్యదర్శి, ఎంపీడీఓ ఇందిరమ్మ కమిటీ ప్రాధాన్యత ఇచ్చిన వారికే మొగ్గు చూపుతున్నారన్నారు. ఈ కమిటీ నిరుపేదలకు మొండిచేయి చూపిందని,ఇందిరమ్మ ప్రభుత్వంలో అయినా మాకు ఇల్లు వస్తాయని ఆశతో ఉన్న నిరాశ ఎదురైందని పేదలు కన్నీటి పర్యంతమవుతున్నారు. అర్హులైన నిరుపేదలకు ఇల్లు ఇప్పించాలని డిమాండ్ చేస్తూన్నారు. అర్హులైన వారికే ఇల్లు వచ్చే విధంగా చొరవ తీసుకోవాలని నిరుపేదలకు భూమి లేని వారికే ప్రాధాన్యత ఇచ్చి ప్రజలకు న్యాయం చేయాలని వేడుకుంటున్నామని నిరుపేదలు, స్థానికులు కోరుతున్నారు



## ఉగ్రవాద చర్యలకు ప్రతికార చర్యగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో అపరేషన్ సింధూర్

**విజయవంతం అయిందని విశ్వ హిందు పరిషత్ ప్రఖండ అధ్యక్షుడు అత్రం భీంరావ్ అన్నారు**

**జైనూర్ మే 08 (ప్రజా జ్యోతి)** కొమరం భీమ్ అసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల ఆపరేషన్ సింధూర్ విజయవంతం పై ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ధన్యవాదలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో మరణించిన వారికి ఆపరేషన్ సింధూర్ విజయవంతంతో ఆత్మకు శాంతి చేకురుతుందన్నారు. ఈ ఆపరేషన్ సింధూర్ ద్వారా భారత దేశం వైపు చూడాలంటే ఇతర దేశాలకు వణుకు పుట్టించేలా చేసిందన్నారు. ప్రజలు కూడా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వానికి అండగా ఉండాలని కోరారు.







## కష్టపడి పని చేసే వారిని పార్టీ వదులుకోదు

**కాంగ్రెస్ పార్టీ మండలాల విస్తృత స్థాయి సమావేశంలో.. టిపిసిసి పరిశీలకులు రియాజ్, పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క**

**జైనూర్ మే 08 (ప్రజా జ్యోతి)** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనురు మండల కేంద్రంలోని మార్లవాయి గ్రామంలో ప్రభుత్వ పథకాలను గడపగడపకు తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా అందరం కృషి చేద్దామని టిపిసిసి కొమరంభీం జిల్లా పరిశీలకులు రియాజ్,కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క అన్నారు. డిసిసి ఆధ్వర్యంలో గురువారం జైనూర్ మండలం మార్లవాయి గ్రామంలో సిర్పూర్ (యూ),లింగాపూర్, జైనూర్ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పరిశీలకులు రియాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పెద్దల ఆదేశానుసారం జిల్లాలో పార్టీని తిరిగి పటిష్ట స్థితికి చేర్చేందుకు ఈ కార్యక్రమానికి వచ్చినట్టు ఆయన తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కువ సీట్లు సాధించడమే లక్ష్యంగా ప్రతి నాయకుడు కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పార్లమెంట్ ఇంచార్జ్ సుగుణక్క మాట్లాడుతూ కష్టపడి పని చేసే వారిని పార్టీ వదులుకోదని, అలాంటి నాయకులుగా ప్రతి ఒక్కరు ఎదగాలన్నారు.

# ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా చర్యలు

**ఆదిలాబాద్ బ్యూరో మే 8, ప్రజా జ్యోతి** ప్రభుత్వ పథకాలు ప్రజలకు సత్వరం అందేలా చర్యలు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణి లో ఎమ్మెల్యే ప్రభుత్వం పథకాలు ప్రజలకు సత్వరం అందేలా చర్యలు చేప డుతున్నట్లు ఎమ్మెల్యే పవార్ రామరావ్ అన్నారు. బుధవా రం భైంసా లోని ఐకేపీ కార్యాల యం లో పట్టణం, మండలాని కి చెందిన 116 మంది ఎస్. సి. ఎస్. టి. మైనారిటీ లబ్ధిదారుల కు కల్యాణ లక్ష్మి, షాదీ ముబా రక్, చెక్కులను పంపిణి చేసిన సందర్భంగా అయన మాట్లా డారు. గతం కంటే భిన్నంగా ధరఖాస్తు చేసుకున్న స్వల్ప కాలం లోనే లబ్ధిదారులకు చెక్కులు అందించడం జరుగుతుందన్నారు..కేవలం 118 మంది లబ్ధిదారులకు చెందిన దరఖాస్తులు మాత్రమే పెండింగ్ లో ఉన్నాయన్నారు.. లక్ష రూపాయల తో పాటు కాంగ్రెస్ సర్కార్ తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.. ప్రభుత్వం హామీలను విస్మరించిందని ఈ విషయం పై అసెంబ్లీ లో మాట్లాడతానన్నారు.. కార్యక్రమం లో డిప్యూటీ తహసీల్దార్ అశోక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబు, మాజీ ఎం. పి. పి. అబ్దుల్ రజాక్, నాయకులు సొలంకి భీమ్ రావ్, పట్టణ,మండల బిజెపి అధ్యక్షులు రావుల రాము, సిరం సుష్మ రెడ్డి, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు ఎనుపోతుల మల్లేష్, నాయకులు పండిత్ రావ్, రావుల పోశెట్టి గాలి రాజు,, పి. ఎ. సి ఎస్ డైరెక్టర్ వడ్నప్ శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్ గౌతం పింగ్లే,మాజీ సర్పంచ్ అప్పాల రాకేష్, తదితరులు ఉన్నారు

# పబ్లిక్ స్థలాలలో అనుమతి లేకుండా ఫ్లెక్సీలను పెట్టిన వారు చట్టరీత్యా శిక్షార్హులు, క్రిమినల్ కేసులు

**ఉల్లంఘించిన వారిపై న్యాయ స్థానంలో సంవత్సరం జైలు, ఐదువేల జరిమాన, శిక్ష**

**రేపటి నుండి పట్టణంలో నూ తన నిబంధనలు అమలు**

**ఫ్లెక్సీలు ప్రమాదాలకు కారణం**

**ఒకరి జన్మదిన వేడుకలు మరో కరికి విషాదం కాకూడదు**

**వివరాలను వెల్లడించిన ఆది లాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రె డ్డి**




**ఆదిలాబాద్ బ్యూరో మే 8, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ పట్టణంలో ఫ్లెక్సీ లు మున్సిపాలిటీ శాఖ అను మతి లేకుండా ఏర్పాటు చేసి నట్లయితే వారిపై క్రిమినల్ కేసులను నమోదు చేయబడతా యని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి హెచ్చరించారు. ఫ్లె క్సీ యాజమాన్యం, ఫ్లెక్సీ ఏర్పా టు చేసే వారి వద్ద మున్సిపా లిటీ శాఖ తరపు నుండి ఏర్పా టు చేసే ప్రదేశం ఏర్పాటు చేసే సమయం రుసుము పూర్తి చేసి న తర్వాత అనుమతి తీసుకు న్న ఫ్లెక్సీలను పబ్లిక్ స్థలాలలో ఏర్పాటు చేయాలని తెలిపా రు. తెలంగాణ లో బహిరంగ ప్రదేశాల వికృతీకరణ, అసభ్య కరమైన, అభ్యంతర కరమైన పోస్టర్ లు, ప్రకటనల నిషేధ చ ట్టం, 1997 తెలంగాణ చట్టం ప్రకారం మూడవ సెక్షన్ లో ని బంధనలు ఉల్లంఘించిన వారి పై ఒక సంవత్సరం జైలు శిక్ష ఐదువేల వరకు జరిమానా ఉంటుంది అని, కొన్ని సంద ర్భాలలో జరిమానా జైలు శిక్ష విధించే అవకాశం ఉన్నందున నియమ నిబంధనలను పాటిం చాలని సూచించారు. రేపటి నుండి పట్టణంలో ఫ్లెక్సీలు అ నుమతి లేకుండా ఏర్పాటు చే సిన వారిపై క్రిమినల్ కేసులు న మోదు చేస్తామని హెచ్చరించా రు. ఫ్లెక్సీలు ప్రమాదాలకు కార ణమవుతున్నాయని గమనిం చి పుట్టినరోజు వేడుకలలోము ఖ్యంగా ప్రమాదాలకు కారణమై ఒకరి పుట్టినరోజు మరొకరికి విషాదం కాకూడదని సూచించారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ఫ్లెక్సీలు లేకుండా సూచన బోర్డులను ఏర్పాటు చేసినట్లు అదే విధంగా పట్ట ణంలో పూర్తిగా అనుమతులు లేకుండా ఎలాంటి ఫ్లెక్సీలను ఏ ర్పాటు చేయకూడదని సూచిం చారు. గురువారం సాయంత్రం స్థానిక ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో మున్సిపల్ క మిషనర్ సివిఎన్ రాజుతో కలి సి ఏర్పాటుచేసిన పత్రిక సమా వేశంలో ఆదిలాబాద్ డిఎస్పి వివరాలను వెల్లడించారు. అదే విధంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ప్రమాదాలకు కా రణమయ్యే ప్లాస్టిక్ ఫ్లెక్సీలు ఏ ర్పాటుకు నిషేధమని తెలుపు తూ, ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకు నే ముందు సరైన ప్రదేశం ఏర్పా టు చేసేంత సమయం రుసు ము చెల్లించి అనుమతులు తీసుకోవాలని సూచించారు. చట్టంలో ఆరవ సెక్షన్ ప్రకారం అనుమతులు లేకుండా ఏర్పా టు చేసిన ఫ్లెక్సీలను పోలీసు శాఖ, మున్సిపల్ శాఖ తీసివేసే హక్కు ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఒక టో పట్టణ సీఐ బి సునీల్ కు మార్ పాల్గొన్నారు.



# ఆపరేషన్ సింధూర్ విజయవంతం

**ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్**

**ఆదిలాబాద్ బ్యూరో మే 8, (ప్రజా జ్యోతి)** ఉగ్రవాద చర్యలకు ప్రతికార చర్యగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో చేపట్టి న అపరేషన్ సింధూర్ విజ యవంతం అయిందని,ఆదిలా బాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆపరేషన్ సిం ధూర్ విజయవంతం పై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ధన్యవా దాలు తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పహల్గాంలో జరిగిన ఉగ్రదా డిలో మరణించిన వారికి ఆప రేషన్ సింధూర్ విజయవంతం తో ఆత్మకు శాంతి చేకురు తుం దన్నారు. ఈ ఆపరేషన్ సింధూ ర్ ద్వారా భారత దేశం వైపు చూడాలంటే ఇతర దేశాలకు వణుకు పుట్టించేలా చేసింద న్నారు. ప్రజలు కూడా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయక త్వానికి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజె పి జిల్లా పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# ఆదివాసి గిరిజనులను చైతన్య పర్చడమే కాంగ్రెస్ ధ్యేయం

**ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్**

**ఖానాపూర్ మే 8 (ప్రజా జ్యోతి)** ఆదివాసీలను, గిరిజనులను అన్ని రంగాల్లో చైతన్య పరచడమే కాంగ్రెస్ పార్టీ ముఖ్య ధ్యేయమని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్, రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని అన్ని మండలాల నుంచి ముగ్గురు చొప్పున గిరిజన, ఆదివాసీల కాంగ్రెస్ ప్రతినిధుల శిక్షణ తరగతుల కార్యక్రమం ఈనెల 11,12 ,13 న జన్నారం మండల కేంద్రంలోని హరిత రిసార్ట్ లో నిర్వహించనున్న దృశ్య రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్,జీసీసీ చైర్మన్ కోట్నాక తిరుపతి గురువారం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్,రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య మాట్లాడుతూ. ఈ శిక్షణ తరగతుల కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ తో పాటు రాష్ట్ర ప్రముఖ నేతలు హాజరవుతారన్నారు. దేశంలో గిరిజన ఆదివాసీల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఎంతో కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్చార్జి ఆత్రం సుగుణ, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# ఈనెల 11న వెంగ్వాపేటలో శ్రీ లక్ష్మీ నారసింహ కళ్యాణం

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే8 (ప్రజాజ్యోతి).** నిర్మల్ జిల్లాలో వెంగ్వాపేట గ్రామంలో గత మూడు సంవత్సరాల క్రితం ప్రతిష్టించిన శ్రీ లక్ష్మీ నారసింహ స్వామి ఆలయం భక్తుల పాలిట కొంగుబంగామై విరాజిల్లుతుంది. నిర్మల్ జిల్లా లోని భక్తులు ప్రతి శనివారం ఎక్కువ సంఖ్యలో స్వామి వారిని దర్శించుకుని మొక్కలు చెల్లించుకుంటారు. గ్రామంలో గల భక్తులు సంవత్సరం లో వార్షికోత్సవం ,జయంతి ఉత్సవం ,శివరాత్రి ఉత్సవాలు పెద్ద ఎత్తున నిర్వహించటం విశేషం. ఆలయ శాశ్వత ధర్మకర్తలైన వకుళాభరణం కృష్ణమూర్తి వారి వంశ కుటుంబ సభ్యులు మరియు గ్రామాభివృద్ధి కమీటీ వారు గ్రామ ప్రజలు భక్తులు అందరు కలసి ఉత్సవాలకు తగిన ఏర్పాట్లు చేస్తుంటారు. ఈ సందర్భంగా వకుళాభరణం కృష్ణమూర్తి మాట్లాడుతూ ఈ నెల 11న శ్రీ లక్ష్మీ నారసింహ స్వామి జయంతి ఉత్సవం అలాగే స్వామి వారి కళ్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఆలయ అర్చకులు ఇందూర్తి ఆచార్య కళ్యాణ్ మాట్లాడుతూ ఈనెల 11న స్వాతి నక్షత్రం తోచతుర్దశి తిథి రావటంతో నృసింహ జయంతి జరుపుకోవటం ప్రమాణమని తెలిపారు. ఉదయాత్పూర్వమే స్వామి వారికి పంచసూక్త పూర్వక పంచామృతాభిషేకం ,అలంకరణ ,లక్ష్మీ ,నృసింహ అష్టోత్తర శతనామార్చన ,ద్రావిడ ప్రభంధ పారాయణం ,శాత్తుమర ,మంగళాశాసనం ,తీర్థప్రసాద గోష్టి ఉంటుందని తెలిపారు. అలాగే ఉదయం 11నుండి లక్ష్మీ నారసింహ కళ్యాణోత్సవం నిర్వహిస్తామని అన్నారు. రాత్రి 7గంటలకు కళ్యాణ లక్ష్మీ నారసింహుని సేవ గ్రామంలో ఊరేగింపుగా వెళుతుందని ఆయన వివరించారు. ఈ కళ్యాణోత్సవం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అనుగ్రహానికి పాత్రులు కావాలని ఆచార్యులు సూచించారు.

# సోషల్ మీడియాలో ఫేక్ ఐడి క్రి యేట్ చేసి అమ్మాయి పరువు తీసిన వ్యక్తి అరెస్టు

**అమ్మాయి పై బంధువులకు చెడు ప్రచారం చేసిన వ్యక్తి**

**షీ టీం కు ఫిర్యాదు, వ్యక్తిని ప ట్టుకున్న ఆదిలాబాద్ షీ టీం బృందం**

**గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు**

**ఉట్నూర్ ఏఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్**



**ఆదిలాబాద్ బ్యూరో మే 8, (ప్రజా జ్యోతి)** సోషల్ మీడియాలో ఓ ఫేక్ ఐ డి క్రియేట్ చేసి ఓ అమ్మాయి పరువు తీసిన వ్యక్తిని పోలీసు లు అరెస్ట్ చేశారు. ఆ అమ్మా యి పట్ల బంధువులకు చెడు ప్రచారం చేయడంతో పాటు సో షల్ మీడియాలో అసభ్య పద జాలంతో ఆ అమ్మాయి ని కిం చపరిచే విధంగా పోస్టులు పె ట్టాడు. దీంతో ఆ అమ్మాయి షీ టీంకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆ వ్యక్తిని పట్టుకుని అరెస్టు చే సి కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. ఉట్నూరు ఏఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్ తెలిపిన కథనం ప్రకారం వివరా లు ఇలా ఉన్నాయి. గుడిహత్నూరు మండల కేంద్రంలోని బాధితుడు తన సోదరి పేరుతో ఇన్ స్టాగ్రామ్ లో ఫేక్ ఐడిని క్రియేట్ చేసి వారి బంధువుల కు,మిత్రులకు మహిళపై చెడు ప్రచారం చేస్తూ ఉన్నాడని ఫి ర్యాదు మేరకు అదిలాబాద్ షీ టీం బృందం నేరస్థుడగుతుర త్ గోపాల్ %ం/శీ% తిరుపతి లిం గాపూర్ గ్రామం నివాసిని పట్టు కొని అరెస్టు చేయడం జరిగింద ని ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సిం గ్ ఐపీఎస్ తెలిపారు. నిందితు డు మహిళ పేరుపై ఫేక్ ఇన్ స్టాగ్రామ్ ఐడి ని క్రియేట్ చేసి పరువు తీయడం, వేధించడం జరిగిందని, షీ టీం ఫిర్యాదు మేరకు బాధితుని వద్దకు వెళ్లి సంప్రదించి నిందితున్ని వెంటనే సాంకేతిక ఆధారాలతో గుర్తించి అరెస్టు చేసి గుడిహత్నూర్ పో లీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపా రు. గుడిహత్నర్ పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నెంబర్ 88/25 తో సెక్షన్లు 78 బిఎన్ఎస్, 66-%ఱ% ఐటి యాక్ట్ తో కేసు నమోదు చేసి విచారించడం జరుగుతుం దని తెలిపారు. మహిళలు సో షల్ మీడియాలో కానీ, అని ప్ర దేశాలలో గాని, బహిరంగంగా గాని వేధింపులకు గురై నట్లయి తే ఎవరైనా ఆదిలాబాద్ షీటీం బృందాలను సంప్రదించాలని తెలిపారు. జిల్లా పోలీసు యంత్రాంగం ఎల్లవేళలా అందుబా టులో ఉంటూ సహాయ సహ కారాలు అందిస్తుందని తెలి పా రు.

# గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణ చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో మే 8, (ప్రజా జ్యోతి)** వచ్చే నెలన్నర పాటు గ్రామాల్లో త్రాగునీటి సరఫరాలో సమస్య తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలె క్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో త్రాగునీరు సరఫరాపై మం డల పరిషత్ అభివృద్ధి అధి కా రులు, మున్సిపల్ , పంచాయ తీ విస్తరణ అధికారులు, సం బంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ వచ్చే నెలన్నర పాటు వేస వి కాలం నేపథ్యంలో ప్రజలకు త్రాగునీరు సరఫరాలో ఆటం కం కలగకుండా చూసుకోవాల ని, అవసరం ఉన్న చోట స్థానిక వాటర్ సోర్సెస్ లను,వాటర్ ట్యాంకర్లను వినియోగించు కోవాలన్నారు. మిషన్ భగీరథ, మున్సిపల్, పంచాయితీరాజ్ శాఖ అధికారులు సమన్వ యంతో పనిచేయాలని, పైప్ లైన్లు డ్యామేజ్ కాకుండా చర్య లు తీసుకోవాలని, నీరువృథా కాకుండా చూసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జీపీ ల వారీగా ఎక్కడెక్కడ విద్యుత్ అసౌక ర్యం, భగీరథ నీటి సమస్యలు ఉన్నాయో అడిగి తెలుసుకొని సమస్య ఉన్న చోట నీటి సరఫ రా ట్యాంకర్ల తో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, పైప్ లైన్ డ్యామేజ్ అయితే వెంటనే మ రమత్తులు చేపట్టాలని, సీసీ రో డ్ల వలన పైప్ లైన్లు డ్యామేజ్ అయినా వాటికి సంబంధించి తగు చర్యలు చేపట్టాలని సూ చించారు. ఇంట్రా, గ్రిడ్, పంచా యితి , ఆర్ డబ్లు ఎస్ అధి కా రులను వారి వారి ప్రోగ్రెస్ ను కలెక్టర్ కు తెలిపారు.అందరి కో ఆర్డినేషన్ తో గ్రామాల్లో నీటి స రఫరా లో ఎలాంటి ఇబ్బందు లు తలెత్తకుండా చర్యలు తీసు కోవాలని అన్నారు. వాటర్, ఓ వర్ హెడ్ ట్యాంకర్ ల ద్వారా క్లోరినేషన్ చేసి నీరు సరఫరా చేయాలన్నారు. గ్రామాల్లో, ప ట్టణాల్లో మిషన్ భగీరథ నీరు ఓపెన్ వెల్స్ నల్లా ద్వారా వచ్చే నీరు వృథా కాకుండా వాటర్ మెన్ ల ద్వారా నిరంత పర్య వే క్షణ చేయాలన్నారు. మున్సిప ల్ పరిధిలో లాండా సాంగ్వి ద గ్గర గల ఇంటెక్వెల్ పంప్ హౌస్ నీటి సప్లై కోసం 40 లక్షలు పరి పాలన అనుమతులు మంజూ రుతో పాటు పనులు పూర్తీ చేసి 11.5 ఎం ఎల్ డి నీరం దించడం జరుగుతుందని అ న్నారు. గతంలో ఎప్పుడు లేని విధంగా ఎక్కువ మొత్తంలో నీ టి సరఫరా చేయడం జరుగు తుందన్నారు.170 సర్వే ప్లాట్ ల వద్ద విద్యుత్ సరఫరా లేని దృష్ట్యా స్టాటిక్ ట్యాంక్ ల ద్వా రా నీటిని సరఫరా చేయాలనీ అన్నారు. లీకేజ్ లు ఏమైనా ఉంటె యుద్ధ ప్రాతిపదికన పూ ర్తీ చేసి నిరంతరం నీటి సరఫరా జరగాలన్నారు. చేతి పంపుల కు సంబందించిన విడి భాగాల టెండర్ లను పూర్తీ చేసి ఏరో జు కారోజు మరమ్మత్తులు పూ ర్తీ చేయాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో ఎస్ ఈ ఆర్ డ బ్లు ఎస్ శ్రవణ్, డిపిఓ శ్రీలత, డి ఎల్ పి ఓ ఫణీంద్ర, మున్సి పల్ సిబ్బంది, డిఈ , ఏఈ ఎం పీ ఓ లు , తదితరులు పాల్గొ న్నారు.



## గ్రామీణాభివృద్ధి సంస్థకు రాష్ట్ర అవార్డు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే8 (ప్రజాజ్యోతి).** జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ) రాష్ట్ర స్థాయి అవార్డును కైవసం చేసుకుంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో మహిళా సంఘాలకు లక్ష్యానికి మించి బ్యాంకు లింకేజీ రుణాలు మంజూరు చేయడమేకాక, రుణాల రికవరీలోనూ రాష్ట్రంలో ప్రథమ స్థానాన్ని సాధించింది.ఈ కృషికి గాను హైదరాబాద్‌లోని మహాత్మ జ్యోతిబా పూలె ప్రజా భవన్ లో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, మహిళాశిశు సంక్షేమ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి డి.అనసూయ సీతక్క, ప్రధాన కార్యదర్శి లోకేశ్ కుమార్, సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్ అవార్డును ప్రదానం చేశారు. అవార్డును జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి విజయలక్ష్మి, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు గంగామణి, డిపిఎం జ్ఞాను, ఏపీఎం సుదర్శన్‌లు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. అవార్డు రావడానికి ప్రోత్సాహం కల్పించిన జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్‌లకు అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.




## మారుమూల గ్రామ ప్రజలకు వైద్యసేవలందించేందుకే

**రేవోజిపేటలో ఆరోగ్య ఉప కేంద్ర భవన నిర్మాణ పనులు**

**ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ వెల్లడి**

ఖానాపూర్ మే 8( ప్రజా జ్యోతి ) దస్తురాబాద్ మండలంలోని రేవోజీపేట గ్రామంలో 20లక్షల వ్యయంతో నిర్మించనున్న ఆరోగ్య ఉప కేంద్ర భవన నిర్మాణ పనులకు ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. మారుమూల గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన వైద్యాన్ని అందించాలనే లక్ష్యంతో ఆరోగ్య ఉప కేంద్రాలను గ్రామీణ ప్రాంతాల్లో నెలకొల్పుతున్నామని తెలిపారు. ప్రజా ఆరోగ్యమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి అయ్యప్ప స్వామి దశమ వార్షికోత్సవాలు



ఖానాపూర్ మే 8( ప్రజా జ్యోతి ) కలియుగ ఆరాధ్య దైవం అయ్యప్ప స్వామి 10 దశమ వార్షికోత్సవం భక్తాదులచే నిర్మించిన శ్రీశ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి శ్రీ శ్రీ లలితా పరమేశ్వరి దేవాలయం నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో శుక్రవారం నుండి నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు కే సురేష్ కుమార్ అధ్యక్షులు అడుదల రాజన్న ప్రధాన కార్యదర్శి గడబోయిన అశోక్ లో తెలిపారు తొమ్మిది శుక్రవారం పుణ్యా వచనం 10 మూల విరాట్లకు నిత్య పూజ గణపతి గౌరీ నవగ్రహ స్థాపిత దేవత పంచసూక్త రుద్ర లలిత అయ్యప్ప ప్రత్యేక పూజలతో పాటు మధ్యాహ్నం 12:30 గంటలకు మహా అన్నదానం సాయంత్రం అయ్యప్ప స్వామి మెట్ల పడిపూజ కార్యక్రమాలను నిమ్మగడ్డ శరత్చంద్ర నర్ర నరేష్ నిత్య అర్చకులు జగన్నాథం విజయ్ నిమ్మగడ్డ వెంకటేష్ వైదిక నిర్వాహన జరుగుతుందన్నారు

## అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపాలి

**డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రిం కింగ్ జరగకుండా చూడాలి**

**కేసుల నమోదు, దర్యాప్తు ని ష్పక్షపాతంగా నిర్వహించాలి**

**ఎప్పటికప్పుడు కేసుల రికార్డు లను నవీకరిస్తూ ఉండాలి**

**పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యా దుదారుల పట్ల గౌరవంగా వ్య వహరించాలి**

**ఉట్నూర్ పోలీస్ స్టేషన్ ను ఆక స్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎ స్పీ**

**సిబ్బంది కేటాయించిన విధు లు, నిర్వహించే విధులపై సమీ క్ష**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్**



**ఆదిలాబాద్ బ్యూరో మే 8, (ప్రజా జ్యోతి)** జిల్లా వ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూ పుమాపాలని జిల్లా ఎస్పీ అఖి ల్ మహాజన్ ఐపిఎస్ సిబ్బంది కి ఆదేశాలు ఇచ్చారు. గురు వారం సాయంత్రం ఉట్నూర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ పోలీ స్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అ సాంఘిక కార్యకలాపాలు నిర్వ హించకూడదని సూచించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యా దు దారుల పట్ల గౌరవంగా వ్య వహరిస్తూ త్వరిత గతన న్యా యం చేయకరించే విధంగా సి బ్బందిని కేటాయించాలన్నా రు. పోలీస్ స్టేషన్ లో నమోదై న కేసుల వివరాలు వాటి పురో గతి దర్యాప్తు పై విచారణ చేప ట్టారు. పోలీస్ స్టేషన్ ఆవరణ పరిశీలించి పరిశుభ్రంగా ఉంచు కోవాలి అని, దీర్ఘ కాలికంగా పెండింగ్ ఉన్న కేసుల దర్యాప్తు ను పూర్తి చేసి కోర్టు లో చార్జిషీ టు దాఖలు చేయాలని సూచిం చారు. పోలీస్ స్టేషన్ ఆవరణ లో ఉన్న వాహనాల పై సిబ్బం దిని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఓపెన్ డ్రింకింగ్ జరగకుండా ఖచ్చిత మైన గస్తీ నిర్వహిస్తూ అరికట్టా లను సూచించారు. డ్రంక్ అం డ్ డ్రైవ్ టెస్ట్ లు నిర్వహిస్తూ ప్రమాదాలను నివారించే ప్రయ త్నం చేయాలన్నారు. ముఖ్యం గా పోలీస్ స్టేషన్ కేసుల నమో దులో జాప్యం జరగకుండా చూడాలన్నారు. సిబ్బంది సక్ర మంగా విధులు నిర్వర్తిస్తూ, ఎలాంటి అవినీతికి పాల్పడ కుండా నిజాయితీగా ఉం డాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో సిబ్బంది చేసే విధులపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూరు ఏఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్, ఉట్నూర్ సీఐ జి మొగిలి, ఎస్సై మనోహర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## భైంసాలో బిజెపి ఆధ్వర్యంలో ఆపరేషన్ సిందూర్ విజయోత్సవ సంబరాలు

**ఆదిలాబాద్ బ్యూరో మే 8, (ప్రజా జ్యోతి)** పహాల్గావ్ లో జరిగిన ఘటన కు ప్రతికారంగా భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయ వంతం కావడం తో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ని భైంసా లో విజయోత్సవ సంబురాలు జరుపుకున్నారు. ఆపరేషన్ సింధూర్ కార్యక్రమం చేపట్టి పాకిస్తాన్ లోని 9 ఉగ్ర స్తావరాలను ధ్వంసం చేయ డంతో భైంసా లోని ఎస్.ఎస్. జిన్నింగ్ ఫ్యాక్టరీ లో బిజెపి ఆ ధ్వర్యంలో విజయోత్సవ సం బురాలు జరుపుకున్నారు.. ప్ర ధాని నరేంద్ర మోదీ చిత్ర పటా నికి ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ పాలభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామరా వ్ పటేల్ మాట్లాడుతూ పహా ల్గవ్ ఘటనకు ప్రతీకారంగా భారతసైన్యం ఆపరేషన్ సిం ధూర్ చేపట్టి పాకిస్తాన్ లోని ఉ గ్రస్తావరాలను ధ్వంసం చేసి గర్వ కారణంగా నిలిచారన్నా రు. 26 మంది మహిళల సిం ధూరం తొలగించిన వారికి భా రత ప్రధాని నరేంద్ర మోదీ తగి న గుణపాఠం చెప్పారన్నారు. ఈ సమయంలో కుల మతాల కతీతంగా భారతీయులంతా ఒ క్కటై నిలవడం గర్వించదగ్గ విషయం అన్నారు. ప్రపంచ దే శాలన్నీ భారత్ కు మద్దతు ప లుకుతున్నాయని, ఉగ్రవాదా న్ని అంతమొందించేందుకు ప్ర ధాని మోదీ కంకణం కట్టుకు న్నారన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బి గంగాధర్, సీనియర్ నాయకు లు సొలంకి భీమ్రావ్, పట్టణ అ ధ్యక్షులు రావుల రాము, మం డల అధ్యక్షురాలు సీరం సుష్మా రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎనపోతుల మల్లేష్, మాజీ కౌ న్సిలర్ లు కపిల్, రావుల పో శెట్టి, సాహెబ్ రావ్ నాయకులు వడ్నప్ శ్రీనివాస్, సాయినాథ్ తుమొల్ల దత్తాత్రి తదితరులు పాల్గొన్నారు.

